కాలక్షేపం రాయని కథ

# కాఫీ మర్యాద

కూరలు కొందామని, రామం, అయిదు రూపాయలు జేబులో వేసుకొని, బయటకు వెళ్లాడు. వంకాయలు కిలో అయిదురూపాయలు చెప్పడంతో, కోపంవచ్చి, ఏ కూరలూ కొన కుండా తిరుగుముఖం పట్టేసరికి దారిలో నారాయణ కనబడ్డాడు. ''వన్ బై టు'' కాఫీ తీసుకుందామా—అనేసరికి, నారాయణ పాలు మాత్రమే తీసుకుంటానన్నాడు. సరేనని ఒక చిన్న హోటల్‌లో ప్రవేశించారు.

ఎవరో ఇడ్లీ తినడం చూసి ''ఇక్కడ టిఫిన్ కూడా ఉంటుందేమిటి'' అన్నాడు ఆశ్చర్యం ప్రకటిస్తూ నారాయణ. ''ఇడ్లీ తీసుకో!'' అని రామం అంటే, ''అట్టు తీసుకుంటే నీకేమైనా అభ్యంతరమా?'' అన్నాడు నారాయణ. ''సరే! మినపట్టు తీసుకో!'' అని రామం అన్న వెంటనే, సర్వర్ దోసె తెచ్చాడు. ''దీనిమీదకి వెన్నపూస లేదూ?'' అన్నాడు నారాయణ సర్వర్‌తో. వాడు తీసుకువచ్చి వేస్తూ ఉంటే, రామం గుడ్లప్పచెప్పి చూస్తున్నాడు. ''నువ్వేమీ తీసుకోవా?'' అన్నాడు నారాయణ. ''తర్వాత'' ''పాలు!'' అనగానే సర్వర్ నారాయణకు పాలు తెచ్చి యిచ్చాడు. ''బ్రదర్! ఇంతకంటె పెద్ద కప్పులు లేవా?'' ''ఒక్కటే,నమూనా!కావలిస్తే ఇంకొక కప్పు తీసుకోండి.'' ''అయితే ఇంకొక కప్పు పాలలో బోర్నవిటా తీసుకురా!'' అన్నాడు. వాడు తెచ్చాడు. లెక్క చూస్తే రామానికి తన దగ్గర టీకి మాత్రమే డబ్బులు ఉన్నాయి. 'టీ' తనకు తెమ్మన్నాడు.

బయటకు వొచ్చారు. ''బ్రదర్! నా స్నేహితులందరూ నన్నభిమానిస్తారు. నాచేత ఎప్పుడూ కాఫీ హోటలు ఖర్చు పెట్టించరు. తిరిగి కలుసుకుందాం'' అని, షేక్ హేండ్ ఇచ్చి వెళ్లిపోయాడు. కూరలుతెచ్చారా—అన్నభార్యకు రామం జరిగినదంతా చెప్పాడు. ఆమె విస్తుపోయి ''ఈ పరోపజీవి' ఎక్కడ తారస పడ్డాడండీ! అతని పేరు చెప్పకుని ఇవాళ చింతపండు పులుసుతో అన్నం తిందాం'' అన్నది నవ్వుతూ.

పైడిపాటి సుబ్బరామశాస్త్రి

ఇంక తన పనిమొదలు పెట్టింది గంగ. అమాయకంగా ప్రవర్తిస్తూనే లోనికెళ్ళి చాలా విషయాలు సేకరించింది. అక్కడున్న నలుగురమ్మాయిల్ని పంపేసింది.

ఆపై మెల్లగా తండ్రి దగ్గరికి చేరింది. అతన్ని అతిప్రేమగా చూస్తూనే మాటలతో, కథలతో చిత్ర హింసలు చేసింది. కనిపించని గాయాన్ని చేసింది.

అక్కడ తపతి చాలా రోజులు గడిపింది. అనిల్ మనసు తెలుసుకుంది. అతని నోట్నించే మూర్తిమీద పగ సంగతి తెలుసుకుంది.

ఆమెకి అంతా అర్థమైంది. వెంటనే తండ్రి దగ్గరికి పరిగెత్తుకొచ్చింది. ఆ తరవాత సంగతి మీకు తెలుసు'' నవ్వాడు యదుకుల్.

''బిందుని ఎందుకు చంపాడు రాజేష్?'' ఎవరో అడిగారు.

''బిందుకి రాజేష్ సంగతంతా తెలుసు! కారణం ఆమె మదన్ని ప్రేమించింది. మదనేమిటో అతని ప్రవృత్తేమిటో కూడా తెలుసామెకి. కొన్నాళ్ళకి రాజేష్‌కీ, మదన్‌కే, మూర్తికీ వున్న సంబంధం తెలిసి పోయిందామెకి.

ఓ రోజు బిందు మదన్ని కలుసుకుని తనని పెళ్ళి చేసుకోమని, లేకపోతే వచ్చిపోతానని బెదిరించింది. తపతి మోజులో ఉన్న మదన్ అంగీకరించలేదు. అనుకోకుండా వీళ్ళ సంభాషణ రాజేష్ చెవిన పడింది. అంతే! ఆమెని ఫినిష్ చేసి ఆ శవాన్ని మదన్ గదిలో పడేశాడు.

ఇటీవల మదన్‌మీదా, మూర్తిమీదా కూడా అతనికి గుర్రుగా వుంది.

సంగతి తెలిసిన గంగ నాకు ఫోన్ చేసింది. నేను మదన్‌కి ఫోన్ చేశాను. అది కేవలం నీ హత్య విషయం మరొకరిక్కూడా తెలిసింది సుమా అని బెదిరించడానికి మాత్రమే!

అతను కంగారుపడి శవాన్ని వదిలించుకున్నాడు. అయితే అంతకుముందే శవం మీది వేలి ముద్రలు అవీ తీసి భద్రపరిచాం! అందుకే రాజేష్ తన నేరాన్ని తేలిగ్గా అంగీకరించాడు'' అన్నాడు యదుకుల్.

''వాళ్ళంతా చూస్తుంటే మీరు ఆ రాత్రి భూగృహంలోని కాయితాలు ఎలా దొంగిలించారు?'' అన్నాడు విలేకరి.

''అంతకుముందు రోజే తీసి దాచేశాను'' నవ్వాడు యదుకుల్.

''గంగగారూ మీరూ!'' అన్నాడు విలేకరి.

గంగ మొదలుపెట్టింది.

''నేను తపతిగా ఆ ఇంట్లో అడుగుపెట్టింది మొదలు మూర్తిగార్ని ఒణికించేశాను. నా ప్రవర్తన అందరికీ ఓ ప్రశ్నలా అయిపోయింది.

ఓ రోజు అర్ధరాత్రి మదన్ స్విమ్మింగ్ పూల్ దగ్గరికి రమ్మని తెలివిగా నన్ను అందులోకి తోసేశాడు పాపం నేను తపతినే కదా అతని అభిప్రాయం! కాని నేను తిరిగి ప్రాణాలతో అడుగుపెట్టేసరికి సగం చచ్చి పోయాడు. ఏది ఏమైనా పంతం నెగ్గింది! నా పగ తీరింది!'' అంది గంగ.

''కానీ...ఆరోజు మూర్తిగారు చూసిన తపతిగారి శవం...''

''ఓ! అదా! నేనే...అలా శవంలా యాక్ట్ చేశాను!'' నవ్వింది గంగ.

''సర్వాంతర్యామిగా తపతిని చూపిస్తానని రాసింది కూడా యదుకుల్‌గారేనా'' అన్నాడో యువకుడు.

''ఊఁ హుఁ! ఆ సర్వాంతర్యామిని నేను!'' నవ్వుతూ అన్నాడు రావణ.

''చంద్రిని డాక్టర్ దగ్గరికన్నట్టు తీసికెళ్ళి మాయం చేసింది కూడా మదనే కదూ?'' కుతూహలంగా అడిగాడు విలేకరి.

''అవును! ప్లాన్ ప్రకారం ఎవరో కొట్టినట్టు పడిపోయాడు. ఆ కొట్టిన వ్యక్తి కూడా మదన్ మనిషేననీ, మదన్ డాక్టర్‌గారింట్లో ఫోన్ చేసి వీళ్ళని రప్పించారనీ పాపం ఆ చంద్రి తండ్రీ వాళ్ళకి తెలియదు.

విలన్ చుట్టూ తిరుగుతున్న మావాళ్ళు ఆ కార్ని అడ్డగించి ఆ పిల్లని మా నివాసానికి తీసుకొచ్చారు!'' అంది గంగ.

''ఎందుకా పిల్లనలా ఎత్తుకెళ్ళినట్టు?'' ఎవరో అడిగారు.

''ఆ పిల్లనే కాదు! కాస్త అందంగా ఆరోగ్యంగా కనిపించిన అమ్మాయిల్ని చేర్చి పదిమంది చొప్పున విదేశాలకి అమ్మెయ్యడం జరుగుతూన్న పనే!'' అన్నాడు యదుకుల్.

''మదన్ దగ్గర్నుంచి తపతిగారు తీసికెళ్ళిన బంగారం......''

''క్షేమంగా ప్రభుత్వం దగ్గరుంది!'' అన్నాడు రావణ.

ఆ తరవాత రావణ, తపతి, అనిల్ అంతా అడిగినవాటన్నింటికీ జవాబులు ఓపిగ్గా చెప్పారు.

''ఇప్పుడు మీరు చేసినవి ప్రభుత్వం దృష్టిలో నేరాలు కావా?...వాటికి శిక్షలుండవా?'' అడిగాడో యువకుడు.

''ఒక రకంగా నేరాలే!...కానీ మేము ముందుగా ప్రభుత్వందగ్గర కొన్ని హామీలు తీసుకున్నాం! మీరు వెతికే ముద్దాయిల్ని, సమాజాన్ని పట్టి పీల్చే జలగల్ని పట్టివ్వడానికి మేం సహాయం చేస్తాం! మాక్కూడా మీరు కాస్త సహకరించాలి'' అని!

వారు సరే అన్నారు. అలా అని మేం దొంగతనాలు, దోపిడీలు చెయ్యలేదు. మాటలతో కొందర్ని బాధించాం!...ఇదే పెద్దనేరం అనుకుంటే ఏం చెయ్యలేం. అదీగాక మా నేరాలకి సాక్ష్యాల్లేవు!'' నవ్వింది గంగ.

అందరూ నవ్వారామె మాటలకి.

** ** **

శారదమ్మ అలా ప్రతిమలా కూర్చుంది చలనం లేకుండా. తపతి మొహంలో కూడా జీవంలేదు.

మదన్‌కి, రాజేష్‌కి ఉరిశిక్షలు పడ్డాయి. ఇవేకాక ఇంకా అనేక హత్యలు, అఘాయిత్యాలూ, దేశ ద్రోహ చర్యలు చేసినట్టు రుజువయినందువల్ల పురిశిక్ష తప్పక సరైంది. మూర్తి అనారోగ్యంగా ఉండడం మూలాన ఇంకా ట్రయల్ జరగలేదు.